


# కరపత్రం

SINCE 2014

మంగళవారం నవంబర్ 04 2025 | సంపుటి : 2 | సంచిక : 31 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్

- ప్రమాదంలో 20మంది మృతి
- పులువురికి తీవ్ర గాయాలు
- క్షతగ్రానలు ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం



**ఓరంగారెడ్డి,నవంబర్3 :** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి.

మిగతాద్ది 2 లో



ప్రమాద ఘటనపై

## సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

- తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

**రంగారెడ్డి,నవంబర్3 :** చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు.

02



## బస్సు ప్రమాద ఘటనపై కెసిఆర్ దిగ్భ్రాంతి

- సంతాపం ప్రకటించిన కెటిఆర్, కవిత

**రంగారెడ్డి,నవంబర్3 :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు.





రాజకీయ దురుద్దేశంతోనే

## ఎస్ఎల్‌బిసి పడావు

- » పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- » కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- » ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- » ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- » టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన



**నాగర్‌కర్నూల్,నవంబర్3 :** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు.

2లో..

## పత్తి కొనుగోళ్లలతో సిసిఐ నిబంధనలు మార్చాలి

- కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ



**హైదరాబాద్,నవంబర్3 :** పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి.

## రంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ప్రధాని తీవ్ర దిగ్భ్రాంతి



**ఢిల్లీ:** తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.



2లో..

### చేవెళ్ల రోడ్డు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం: పొన్నం

**చేవెళ్ల:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.




### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కాంగ్రెస్ సమీక్షా సమావేశం

**హైదరాబాద్, నవంబర్ 3 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీక్షా సమావేశం నిర్వహించారు.

పెట్టుబడులు తేవడం..ఉపాధి కల్పించడం

## ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం ఇదే

- ⇨ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడుల వెల్లువ
- ⇨ఎపిని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకునే పరిస్థితి రావాలి
- ⇨ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడుకోవాలి
- ⇨విశాఖ సిఐఐ సదస్సుపై నారా లోకేశ్ వివరణ



**అమరావతి,నవంబరు3 :** పెట్టబడులు తేవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. విశాఖలో ఈ నెల సిఐఐ సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం కూడా ఎపికి పెట్టుబడులేనని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడ మే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు.

2లో..

## దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

- తేమ పేరుతో మోసం చేస్తున్నారు
- జిల్లా పర్యటనలో కవిత విమర్శలు



2లో

**ఆదిలాబాద్,నవంబర్3 :** రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు.



## జూబ్లీహిల్స్‌లో బీజేపీ జోష్

వర్షాన్నీ తట్టుకుని ప్రచార జోరు

02

## బోరబండలో బీఆర్ఎస్ జోష్

- కేటీఆర్ రోడ్‌షోలో ఉత్సాహం ఉరకలు



2 లో

**హైదరాబాద్, నవంబర్ 3** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార వేడిని మరింతగా రగిలించినది బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన భారీ రోడ్‌షో. వర్షం కురుస్తున్నా, బోరబండ వీధులు జన సందోహంతో కిక్కిరిసిపోయాయి. పార్టీ వాహనాల ఊరేగింపు, జెండాల ఊపు, డప్పుల శబ్దం, “కారు గెలవాలి” అంటూ మార్మోగిన నినాదాలు ఈ ప్రాంతాన్ని పండగ వాతావరణంలో ముంచేశాయి.ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ,

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు

మొదటిపేజీ తరువాయి
నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిప్లలెలో పర్యటించిన సీఎం.. హెలీ మ్యాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్–1, టన్నెల్–2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్‌ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి
అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి
బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## బస్సు ప్రమాద ఘటనపై కెసిఆర్ దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి
మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## చేవెళ్ల రోడ్డు ప్రమాదం.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం: పొన్నం

మొదటిపేజీ తరువాయి
మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారం ప్రకటించినట్లు వెల్లడించారు. చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.'ఈ బస్సు ప్రమాదంలో 19 మంది చనిపోయారు. మృతదేహాలకు పోస్టుమార్టం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతోంది. మృతుల్లో పది మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. 19 మందిలో 13 మృతదేహాలను పోలీసులు గుర్తించారు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ. 2 లక్షల పరిహారం ప్రకటించాం. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నాం" అని మంత్రి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఆర్టీసీ తరపున రూ.2 లక్షలు ఇస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

## పెట్టుబడులు తేవడం..ఉపాధి కల్పించడం ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం ఇదే

మొదటిపేజీ తరువాయి
ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణెళి తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు.
విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నా యని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, అందుకోసం పోటీపడి పని చేస్తున్నామని చెప్పారు. గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని చెప్పారు. అనకాపల్లిలో అర్సెల్లార్ మిత్తల్ రూ.1.5 లక్షల కోట్లు, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు చెప్పారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతోంది. నెల్లూరులో బీపీసీఎల్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఎన్టీపీసీ రూ.1.60 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడుల ఆకర్షణకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పోటీపడి పెట్టుబడులు సాధిస్తున్నాం. అనుభవం, సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అర్సెల్లార్ మిత్తల్ పెట్టుబడుల కోసం ప్రధాని మోదీని చంద్రబాబు 2 సార్లు కలిశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే సీఐఐ సమ్మిట్‌కు పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 45 దేశాల నుంచి 300 మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 410కి పైగా ఒప్పందాలు జరగనున్నాయి. ఇన్వెస్టర్లు, ప్రభుత్వం, ప్రజలు కలిస్తేనే.. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టగలం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఆగిపోవట్లేదు.. ఇంకా సాధించాలని నారా లోకేశ్ అన్నారు. కులం, మతం పేరిట వైకాపా విద్వేషాలు రెచ్చగొడుతోంది. గూగుల్ పెట్టుబడులపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేశారు. విశాఖలో చెట్లు పెరగవని అక్కడి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పెట్టుబడులకు వైకాపా నేతలు సిఫార్సు చేసినా అంగీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకొస్తే.. కలిసికట్టుగా ముందుకెళ్దాం. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం కావాల లోకేశ్ అన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళు _ంది. రోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్‌లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.

## దయనీయంగా పత్తిరైతుల పరిస్థితి

మొదటిపేజీ తరువాయి
సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

## బోరబండలో బీఆర్ఎస్ జోష్



మొదటిపేజీ తరువాయి
"బోరబండకు బుల్డోజర్లు రావొద్దంటే, రెండు ఏళ్ల అరాచక పాలన పోవాలంటే, నవంబర్ 11న కారు గుర్తుకే ఓటేయాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నిర్లక్ష్యం, అభివృద్ధి నిలిచిపోవడం వంటి అంశాలను ఆయన కఠినంగా విమర్శించారు.
ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజల ఉత్సాహం కేటీఆర్ మాటలకే సమాధానమైంది. వర్షంలో తడుస్తూ కూడా వేలాదిమంది రోడ్లపై నిలబడి కారు గుర్తుకు జైకారాలు పలికారు. కేటీఆర్ రోడ్‌షోకు స్థానిక మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు భారీగా హాజరై, మాగంటి సునీత అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ప్రజల స్పందన చెబుతోందని పార్టీ నేతలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల ఆశయాల పునరుద్ధరణ కారు గుర్తు ద్వారానే సాధ్యమవుతుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు.ఉపఎన్నిక వాతావరణం హోరాహోరీగా మారుతుండగా, కేటీఆర్ రోడ్‌షోతో బీఆర్ఎస్ శిబిరంలో కొత్త ఉత్సాహం నింపినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కాంగ్రెస్ సమీక్షా సమావేశం

మొదటిపేజీ తరువాయి
నియోజకవర్గ ఇంచార్జ్‌లు, బూత్ పరిశీలకులతో ఈ సమీక్షా కార్యక్రమం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వ్యూహాలపై దృష్టి సారించింది.
ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు. అదనంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఉప ఎన్నికల నిర్వహణ, బూత్ స్థాయి బలపరిచే చర్యలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశం ద్వారా ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి అవసరమైన వ్యూహరచన, స్థానిక బలహీనతల సవరణ, బూత్ మేనేజ్‌మెంట్ పట్ల నాయకులకు మార్గదర్శకత్వం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది.

## జూబ్లీహిల్స్‌లో బీజేపీ జోష్

మొదటిపేజీ తరువాయి
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వంలో వర్షాన్ని లెక్క చేయని బీజేపీ కార్యకర్తలు ప్రజల్లో ఉత్సాహాన్ని రగిలిస్తున్నారు. హోరుగా కురుస్తున్న వర్షం మధ్య కూడా పార్టీ జెండాలు, నినాదాలతో వీధుల్లో ఊరేగిన బీజేపీ దళం ప్రజల దృష్టిని ఆకర్షించింది.
కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి నాయకత్వంలో ప్రచారం కొనసాగుతుండగా, ఆయనను కలుసుకోవడానికి భారీగా తరలి వచ్చిన జనసందోహం బీజేపీ బలాన్ని చాటిచెప్పింది. వర్షం కారణంగా తడిసి ముద్దయినా, ప్రజలు ఉత్సాహంగా హారతులు పట్టి, కిషన్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికారు.
ప్రచార సభల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ప్రజలకు పార్టీ సంకల్పాలను వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి ప్రాధాన్యతలపై ప్రజలతో నేరుగా మాట్లాడారు. ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన బీజేపీ అభ్యర్థి విజయాన్ని సూచిస్తోందని పార్టీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రజల ఉత్సాహం, కార్యకర్తల కృషి, కిషన్ రెడ్డి నాయకత్వం కలిపి బీజేపీ గెలుపుకు బలమైన గాలి వీచుతోందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేశాయి.

## బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### అర్ధరాత్రి కారును ఢీకొన్న లారీ: నలుగురు మృతి

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మృతిచెందారు. మృతులను కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు (65), బేతాళం లక్ష్మి (60), గాదిరాజు పుష్పవతి (60), ముదుచారి శ్రీనివాసరాజు (54)గా గుర్తించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 04 2025

## సంగారెడ్డి జిల్లాలో విషాదం నెలకొంది. మహబూబ్‌సాగర్ చెరువు కట్ట వద్ద ఓ కానిస్టేబుల్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య



**సంగారెడ్డి నవంబర్ 3 కరపత్రం ప్రతినిధి**
ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై, భారీగా డబ్బులు పోగొట్టుకోవడంతోనే కానిస్టేబుల్ బలవన్మరణానికి పాల్పడి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్‌కు చెందిన సందీప్ ఏడాదిగా సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం మహబూబ్ సాగర్ చెరువుకట్టపైకి వెళ్లిన సందీప్ తన దగ్గర ఉన్న తుపాకీతో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలను సేకరించారు.సందీప్ ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టనున్నట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. అయితే ఆన్‌లైన్ గేమ్స్‌లో భారీగా డబ్బులు పోగొట్టుకోవడంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు.

## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

- సుదర్శనం హెూమ్ గార్డ్ పోలీసు శాఖకు అందించిన సేవలు అభినందనీయం..
- పదవి విరమణ పొందుతున్న సుదర్శనం హెూమ్ గార్డ్ కు ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్.

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 3 కరపత్రం ప్రతినిధి**



60 సంవత్సరాలు నిండిన సుదర్శనం హెూమ్ గార్డ్ రిటైర్మెంట్ సందర్భంగాజిల్లా పోలీసు కార్యాలయంలో సుదర్శనం హెూమ్ గార్డ్ ను ఎస్పీ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ విధులు నిర్వహించి, జిల్లా పోలీసు శాఖకు ఉత్తమ సేవలను అందించడం జరిగిందని అన్నారు.
రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఆర్.ఐ. డానియెల్ మరియు రిటైర్డ్ అవుతున్న సుదర్శనం కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి 32 దరఖాస్తులు

**సంగారెడ్డి జిల్లా నవంబర్ 3 కరపత్రం ప్రతినిధి**





జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చిరంజీవి సాత్విక పుట్టినరోజు

**కరపత్రం ప్రతినిధి నవంబర్ 3**



సందర్భంగా పాఠశాలకు చిన్నారి చేతుల మీదుగా శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు గారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది. చిన్నారి సాత్వికను దీవించిన గ్రామ యువజన నాయకులు... పాఠశాల ఉపాధ్యాయ బృందం.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బిజెపి శ్రేణుల ప్రచారం...



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో ఎర్రగడ్డ డివిజన్ లోని ప్రేమ్ నగర్ 379, 380 బూత్ లలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీత గోపీనాథ్ ని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని రంగారావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, పల్లపు బాబు, రవీంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ "శంకర్"..!

- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వీర్లపల్లి శంకర్ వ్యూహంపై ఫిదా
- ఎమ్మెల్యే శంకర్ గ్రౌండ్ రిపోర్ట్, వ్యూహ, ప్రతి వ్యూహాలపై టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసలు







తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరి కళ్ళు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపైనే ఉన్నాయి.. అధికార ప్రతిపక్ష విపక్ష పార్టీల మధ్య జరుగుతున్న రసవత్తరమైన ఈ పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎట్టి పరిస్థితిలోనైనా గెలిపించాలని గట్టిపట్టుదలతో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో మంత్రులకు ఎమ్మెల్యేలకు కీలక నాయకులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పజెప్పిన సంగతి విధితమే. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని యూసుఫ్ గూడ డివిజన్ లో అత్యంత క్రియాశీలకంగా వందకు పైగా బూతులు ఉన్నాయి. అయితే దాదాపు మెజార్టీ బూతులలో షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఇన్చార్జిగా ఉన్నారు. ఇక్కడ ఉప ఎన్నికల ప్రచార బాధ్యతలు వీర్లపల్లి శంకర్ చేపట్టిన నాటి నుండి ప్రతిరోజు సదర్ ప్రాంతంలో బూతుల వారిగా మద్దతు కూడగట్టడానికి ప్రచారం హెూరాహెూరీగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన కేటాయించిన ప్రాంతాలలో పూర్తి నెట్వర్క్ తన చేతుల్లోకి తీసుకోవడం, అదేవిధంగా పేపర్ వర్క్ కూడా చాలా పకడ్బందీగా నిర్వహించడం తదితర అంశాలను పిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశం సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రత్యేకంగా హాజరు కావడంతో ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ ఆయన అంచర్ల పనితీరును ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గంలో బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ చేస్తున్న ఎన్నికల ప్రచార పనులను చూసి మిగతా నేతలు కూడా పకడ్బందీ వ్యూహాలు చేపట్టాలని ఈ సందర్భంగా సమావేశంలో సూచించారు. ముఖ్యంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అదేవిధంగా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పనితీరును అందరి ముందు ప్రశంసించారు..

## ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలి

- కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి
- తెలంగాణ యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ
- ఆహ్వాన సంఘం చైర్మన్ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ డిమాండ్



**సంగారెడ్డి నవంబర్ 3 కరపత్రం ప్రతినిధి**
ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 3 నెలల వేతనాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికులపై వేధింపులు ఆపాలని సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని ఆహ్వాన సంఘం చైర్మన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జై, మల్లికార్జున్ అన్నారు ఈరోజు తెలంగాణ యున్కెటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను 2025 నవంబర్ 9వ తేదీన సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఆహ్వాన సంఘం చైర్మన్‌గా జె. మల్లిఖార్జున్ ఈ పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందిఈ సందర్భంగా ఆహ్వాన సంఘం చైర్మన్ ( సీఐటీయూ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జే, మల్లికార్జున్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, సెకండ్ ఎన్ఎమ్ ఈసీఐఎన్, లకు గత 3 నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు ఈ రాష్ట్ర మహాసభలో అన్ని సమస్యలు చర్చించి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు మెడికల్ డిపార్మెంట్లోని కాంట్రాక్టర్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంల పని భారం తగ్గించాలని,1930 ఏ ఎన్ ఎం పోస్టులు , 2300 నర్సింగ్ ఆఫీసర్స్, 1284 ఎల్ టి, 735 ఫార్మసిస్ట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆరోగ్య శ్రీ మిత్రలా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలని, స్వంతజిల్లాలో నియమించాలని కోరారు. కామారెడ్డి జిల్లా లోని ఔట్ సోర్సింగ్ ఏ ఎన్ ఏం , ఫార్మసిస్ట్ లను కాంట్రాక్టు పద్ధతిలో మార్చాలని కోరారు. గవర్నమెంట జనరల్ హాస్పిటల్ లో 8 మంది డి ఈ ఓ లను తొలగించడం అన్యాయం అన్నారు వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తామన్నారు. వచ్చే నెల నవంబర్ 9 రాష్ట్ర మహాసభ సంగారెడ్డి ఉంటుందని ఉద్యోగులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు ఆహ్వాన సంఘం జిల్లా కార్యదర్శి ఎం, యాదగిరి మెడికల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే, యాదగిరి కే, సదానందం మెడికల్ యూనియన్ నాయకులు లక్ష్యం ప్రియ, లక్ష్మణ్, గణేష్, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి కోసం మా ముఖ్యమంత్రి, మంత్రులు అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటాం...మంత్రి జూపల్లి కృష్ణారావు.

- ఇచ్చిన ప్రతి హామీ అమలుపరిచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..
- అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది..
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం....





**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ లో అపార్ట్మెంట్ లలో తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తదితరులు ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కంజర్ల సదా శివాయదవ్, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, అనూష,రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అభివృద్ధికి జరుగుతున్న జూబ్లీహిల్స్ ఎన్నికలు...

- టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్





**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**
జూబ్లీహిల్స్ ఎన్నికలు అవినీతికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటమని గత టిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి సోమవారం మధుర నగర్ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి తప్పనిసరిగా గెలవాలని సూచించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బాగా చదువుకున్న, సేవా భావం ఉన్న వ్యక్తిని అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్ ,మేకల రమేష్, కుక్కల రమేష్ ,సతీష్ గౌడ్ ప్రవీణ్ కుమార్ , మోయునుద్దిన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు , జమీర్ ,జమీల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 04 2025

# కొల్లూరు టు బిహెచ్కె కాలాన్ని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం.

- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి.
- రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యమిస్తుంది.
- సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం : దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.
- తొందరపడి 2 బిహెచ్కె ఇల్లు లబ్ధిదారులు అమ్ముకోవద్దు : గౌతమ్, గృహ నిర్మాణ శాఖ ఎండి.
- కొల్లూరు టు బిహెచ్కె కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.



**సంగారెడ్డి జిల్లా నవంబర్ 3 కరపత్రం ప్రతినిధి**

కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్షమంది ప్రజలు టు బిహెచ్కె కాలనీలో నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి చార్మినార్ హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వి ఎస్ టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈనెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ,పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని దీనికోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

**- తొందరపడి లబ్ధిదారులు ఇల్లు అమ్ముకోవద్దు : గౌతమ్ గృహ నిర్మాణ శాఖ ఎండి.**

టు బి ఎస్ కే కాలనీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు తొందరపడి తమ ఇండ్లను అమ్ముకోవద్దని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ అన్నారు. తొందరపడి లబ్ధిదారులు తక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకుంటే భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు.



కాలనీలో ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీస్ లు నడపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి తెలిపారు. ఈ కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇల్లు బహిరంగ మార్కెట్లో 40 లక్షల పెట్టిన దొరకదని ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఎండి తెలిపారు.

**- కాలనీ అభివృద్ధికి ప్రతిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.**

కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ రూపురేఖలే మారిపోతాయన్నారు. కార్పొరేట్



కంపెనీలు అందించే సిఎస్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో కాలనీలో ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్న కలెక్టర్ తెలిపారు విద్యా వైద్య సౌకర్యాల మెరుగులో భాగంగా 60 గదులతో ఉన్నత పాఠశాల నిర్మాణం పనులు 28 కోట్లతో ప్రారంభించడంతో రూ. 8 కోట్లతో ప్రారంభించడంతోపాటుపాటు, డైనింగ్ హాల్ ఏర్పాటు, కాలనీలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, 24 గంటల పాటు సీసీ కెమెరాలు నియంత్రణ నీడలో కాలనీ ఉండేలా చర్యలు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలకు సులువుగా వెళ్లి వచ్చేందుకు విలువ బస్సు సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు పోలీస్ అవుట్ పోస్ట్ లాంటి అన్ని వసతులు టు బిహెచ్కె కాలనీలో ఏర్పాటు అయ్యేలా ప్రతిష్ట ప్రణాళికతో కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు కలెక్టర్ తెలిపారు . అంతకుముందు తెల్లాపుర్ టు బి హెచ్ కే కాలనీ లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి పరిశీలించారు . ఈకార్యక్రమం లో గృహ నిర్మాణ శాఖ అధికారులు , రెవెన్యూ అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు ,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్తు వినియోగం పై సమస్యల వెల్లువ







**కరపత్రం ప్రతినిధి శేరిలింగంపల్లి**

విద్యుత్తు వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని మియాపూర్ సబ్ డివిజన్ కార్యాలయంలో సోమవారం కూకట్పల్లి మియాపూర్ సబ్ డివిజన్లో సంయుక్త ఆధ్వర్యంలో డివిజనల్ ఇంజనీర్ జనప్రియ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఇ రవి కుమార్ పాల్గొన్నారు. డివిజన్లో జరిగిన విద్యుత్తు సమస్యలపై ప్రజలు ఏ కరువు పెట్టారు. రాత్రి వేళల్లో కరెంటు పోతుందని అధికారులు స్పందించడం లేదని తెలిపారు మత్త మహబూబ్ పేటలో స్మైల్ ఎంక్లేవ్ చెందిన ట్రాన్స్ఫార్మర్ మక్తమాబుపేటలోని నడిరోడ్డులో ఉందని దానికి ఆనుకొని ఎంఎన్ఆర్ పాఠశాల బస్సులు తిరుగుతుంటాయని ప్రమాదం పొంచి ఉందని అక్కడి నుండి ట్రాన్స్ఫార్మర్ తొలగించాలని కాలనీకి చెందిన గుండె దయానంద్ ముదిరాజ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చారు ఎం ఏ నగర్ లో విపరీతమైన ఓవర్లోడు వల్ల ట్రాన్స్ఫార్మర్ ట్రిప్ అవుతుందని అదనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఎం సి పి ఐ యు నాయకులు అనిల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు అదేవిధంగా కాలనీలో స్తంభాలు ప్రమాదకరమైన రీతిలో ఉన్నాయని వాటిని పరిశీలించి వేరే స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. కృషినగర్ కాలనీలో తరచూ రాత్రివేళలో కరెంటు పోతుందని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు విద్యుత్తు పోకుండా చూడాలని కిందిస్థాయి సిబ్బందికి డి ఈ జనప్రియ ఆదేశాలు ఇచ్చారు. అనుమతులు రెండు మూడు అంతస్తులకు తీసుకొని ఐదు ఆరు అంతస్తులు నిర్మిస్తున్నారు వాటికి ఎన్ ఓ సి తీసుకోకుండా ట్రాన్స్ఫార్మర్ ఎలా ఇస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. అలాంటి వాటికి ట్రాన్స్ఫార్మర్ ఇవ్వడం లేదని అటువంటి ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని డి ఈ జనప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ ఏ డి ఈ హరికృష్ణ కూకట్పల్లి ఏ డి ఈ ప్రసాద్ మియాపూర్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి హైదర్ నగర్ ఏఈ రవిచంద్ర వేమన కాలనీ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట ఏఈ రాజు నాయక్ కూకట్పల్లి ఏఈ చైతన్య బాచుపల్లి ఏఈ శశిధర్ ఏవో ఈ ఆర్ వో కూకట్పల్లి కీర్తన ప్రశాంత్ నగర్ అధ్యక్షులు శ్రీనివాస్ రావు హెచ్ఎంటి స్వర్ణపురి కాలనీ చెందిన సురేష్ దశరథ్ సి వి చారి ఆల్విన్ కాలనీ చెందిన చంద్రారెడ్డి తులసి నగర్ కాలనీకి చెందిన వెంకటేష్ రామకృష్ణ నగర్ చెందిన విష్ణు కృషినగర్ బి బ్లాక్ అద్యక్షులు అనిల్ రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు

# చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం మాజీ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్




**కరపత్రం ప్రతినిధి నవంబర్ 3**

సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చేవెళ్ల మిర్జాగూడ జరిగిన దుర్ఘటనలో సంబంధించిన ప్రాణ నష్టం తను ఎంతో బాధించిందని శంకర్పల్లి మున్సిపల్ మాజీ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు బస్సు ప్రమాదం ఘటనలో 19 మందికి పైగా మరణించడం చూస్తుంటే హృదయం చలిచ్చేస్తుంది మరణించిన కుటుంబానికి రూ, 5, లక్షలు గాయపడిన వారికి, రూ, 2 రెండు లక్షలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ప్రకటించిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ కాసేటి మోహన్ పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్ ఖాన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోవరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించినసంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి నవంబర్ 3 కరపత్రం ప్రతినిధి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు.కెసిఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో వారికి డబ్బులు జమ చేసే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో రైతుల ఇబ్బందులు వర్ణాతీతం అని, కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా లేరని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తగిన బరువులు, గోనె సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రైతులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు.కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి ,గోనెలా రఘు, అధికారులు, రైతులు ఉన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన, యువతకు ఉపాధి అవకాశాలు బిజెపి కే సాధ్యం...

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కరపత్రం ప్రతినిధి కూకట్పల్లి**

రాష్ట్రంలో అభివృద్ధి, పారదర్శక పాలన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేది కేవలం భారతీయ జనతా పార్టీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా ఆదివారం పోలింగ్ బూత్ నెంబర్ 341,342 అన్నా నగర్ చంద్రగిరి నగర్ ప్రాంతాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు కూకట్ పల్లీ నియోజకవర్గ, బోరబండ డివిజన్ స్థానిక నాయకులతో కలిసి బస్తీలోనీ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు ఇస్తూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించవలసింది గా విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే, సత్యనిష్ఠ కలిగిన నాయకుడు లంకల దీపక్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, పారదర్శక పాలన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేది కేవలం భారతీయ జనతా పార్టీనే, ప్రజలు ఈసారి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి దోహదపడాలని వడ్డేపల్లి పిలుపునిచ్చారు.అలాగే ప్రతి ఓటు దేశభక్తికి చిహ్నామని, ప్రజలు ధర్మబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ నియోజకవర్గం, బోరబండ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ఇమామ్ హుస్సేన్

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్**

నూర్ భాష్ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు దూదేకుల ఇమామ్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు తమ మద్దతు ఉంటుందని వెల్లడించారు ఈ సందర్భంగా గ్రేటర్ అధ్యక్షుడు ఇమామ్ హుస్సేన్ మాట్లాడుతూ దూదేకుల నూర్భాషీయులు నవీన్ యాదవ్ కు మద్దతు గా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు దూదేకుల నూర్భాష్ ఫెడరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అమలు చేయలేదని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డి గ్రేటర్ హైదరాబాద్ నూర్భాష్ మైనార్టీ సంఘ సభ్యులు కలిసి వారి యొక్క



పరిస్థితులను దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించారు. రేవంత్ రెడ్డి కి తమ కులానికి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు అందువల్లనే తమ నూర్ భాషా మైనార్టీస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించ లని నూర్బాస్ మైనార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు

# జోగి దంపతులను కస్టడీకి ఇవ్వండి పిటిషన్ దాఖలు చేసిన ఎక్సైజ్ శాఖ

**కరపత్రం ప్రతినిధి అమరావతి,నవంబరు3**

( నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏపీ ఎక్సైజ్‌శాఖ పిటిషన్ దాఖలు చేసింది. జోగి రమేశ్‌తోపాటు ఆయన సోదరుడు రామును 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో అద్దేపల్లి సోదరులను ఎక్సైజ్ శాఖ రెండోసారి కస్టడీకి కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ ఈ నెల 6కి వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్ విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్‌ను అరెస్టు చేసిన సిట్ అధికారులు..